తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
19 నవంబర్ 2025





# రంగారెడ్డి జిల్లా సమస్యల ఖిల్లా







## పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారిన ప్రాంతం

- గల్లీ లీడర్లు కాదు.. ఢిల్లీలో చక్రం తిప్పే నేతలు ఇక్కడివారే..
- అయినా ఆయా నియోజకవర్గాల్లో ఎక్కడేసిన గొంగళి అక్కడే..
- ప్రాజెక్టులు పూర్తికాక రైతాంగం తిప్పలు.. ఉపాధి లేక యువత కష్టాలు
- సరైన రోడ్లు లేక ఆగమాగం.. జిల్లాను కమ్మేస్తున్న కాలుష్యం
- వానలొస్తే రోడ్లు, కాలనీలు చెరువులు.. ఆసుపత్రులు పోతే తప్పవు వాంతులు
- ప్రజా సమస్యలపై జనంసాక్షి పరిశీలనాత్మక కథనం

**మిద్దెల సత్యనారాయణ (రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జనంసాక్షి):**

**రంగారెడ్డి జిల్లా మరో పేరు ఫైనాన్షియల్ జిల్లా. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి ఆనుకొని పరిపాలన కొనసాగుతుంది. కొంత ప్రాంతం కొన్ని నియోజకవర్గాలు హైదరాబాద్‌కు సమీపంలోనే పరిపాలన కొనసాగుతుంటే మరికొన్ని నియోజకవర్గాలు రూరల్ అర్బన్ గ్రామీణ గిరిజన ప్రాంతాలతో సాగుతోంది. ఇక్కడి ప్రాంత నేతలు గల్లీలీడర్లు అస్సలే కాదు.. ఢిల్లీలో చక్రం తిప్పే నాయకులు..! వారు కూడా ఈ ప్రాంత ప్రజల ఓట్లతో రాజకీయ నాయకులుగా గెలుపొందినా.. ఇక్కడ ప్రజా సమస్యలు మాత్రం ఇంకా తాండవిస్తూనే ఉన్నాయి. జనం ఎదుర్కొంటున్న సమస్యలపై రంగారెడ్డి జిల్లాలో ఉన్న 8 నియోజకవర్గాల్లో జనంసాక్షి పరిశీలన పరిశోధన చేసింది. ప్రజా సమస్యలను ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేసింది.**

తెలంగాణ రాష్ట్రంలో దక్షిణ తెలంగాణ ప్రాంతమైన రంగారెడ్డి జిల్లాలో ప్రధానంగా రూరల్ అర్బన్ ఏరియా ప్రాంతాల్లో ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రధానంగా వ్యవసాయానికి సాగు నీరు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ఎన్నికల సమయంలో 2014, 2018, 2023 ఎన్నికల్లో హామీనిచ్చిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన లక్ష్మీదేవపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టకపోవడం వల్ల ఉమ్మడి జిల్లాలైన రంగారెడ్డి, నల్గొండ, వికారాబాద్ జిల్లాలకు రైతాంగానికి సాగు తాగునీరు కరువైంది. భవిష్యత్తులో మరింత ఇబ్బందులు తలెత్తే అవకాశాలూ లేకపోలేదు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేయాలని పెద్దఎత్తున ఆందోళనలు సైతం కొనసాగాయి. ఇక రంగారెడ్డి జిల్లాలో  పెట్టుబడులతో పెద్ద పెద్ద కాలుష్యకారక పరిశ్రమలు ఏర్పడుతున్నాయి. రాజేంద్రనగర్, మహేశ్వరం, షాద్‌నగర్ తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పడుతున్నాయి. కానీ స్థానిక యువతకు స్థానిక పరిశ్రమలలో కనీసం ఉపాధి అవకాశాలు కల్పించని దుస్థితి. ప్రభుత్వాసుపత్రుల్లో సరైన వైద్య సిబ్బంది, సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల గర్భిణీ స్త్రీలు, అత్యవసర సమయంలో ఆసుపత్రికి వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఫార్మాసిటీ రద్దు చేస్తామని చెప్పి రైతులను మోసం చేస్తున్న ఈ ప్రభుత్వాలు ఇరుకైన రోడ్లతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయనీ, డ్రగ్స్, గంజాయి దందా కొనసాగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాలలో విచ్చలవిడిగా బెల్టు షాపులు వెలుస్తున్నాయి.

### నెరవేరని దశాబ్దాల కోరిక

మహేశ్వరం నియోజకవర్గంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నుంచి సాగు తాగునీరు తెస్తామని ఎన్నో సంవత్సరాల నుండి చెబుతున్నా ఆ కోరిక నెరవేరడం లేదు. మహేశ్వరం మండలం రావిర్యాల గ్రామ రెవెన్యూ పరిధిలోని 2004లో ఈ సిటీ (ఫ్యాబ్) సిటీకి భూములు ఇచ్చిన రైతులకు ప్లాట్ల హామీ నెరవేరలేదు. హార్డ్వేర్ పార్క్, ఈ సిటీ ప్లాస్టిక్ పార్కులో విప్రో మలబార్ కందుకూరు మండలం అమెజాన్ కంపెనీలలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కనిపించడం లేదు. చేవెళ్ల నియోజకవర్గంలో బీజాపూర్ జాతీయ రహదారి 163 పూర్తిస్థాయి నిర్మాణానికి 2018లో కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీ శంకుస్థాపన చేశారు. రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగి వందలాది మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. 2023లో చేవెళ్ల ఆసుపత్రిని 50 పడకల నుంచి వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్  చేశారుకానీ ఇప్పటివరకు ఆసుపత్రి నిర్మాణ స్థలంలో కొబ్బరికాయ కూడా కొట్టలేదు. దీంతో గర్భిణీ స్త్రీలు, రోగులు అత్యవసర సమయంలో వైద్యం కోసం వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పెద్దసుపత్రులు లేక గర్భిణీ స్త్రీలు రోగుల ఇక్కట్లు అంతాఇంతా కాదు.

### సర్కారు భూములు కబ్జాలబారిన..

జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అదేవిధంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ కూరగాయల మార్కెట్ లేకపోవడంతో ప్రైవేటు మార్కెట్‌లో రైతులు క్రయవిక్రయాలు జరుపుతూ  సౌకర్యాల్లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శంషాబాద్ ఆర్టీసీ బస్టాండులో  వర్షాలకు మురుగునీరు ఏరులై పారుతోంది. ఈ సమస్య ప్రతి వర్షాకాలం ఉంటుందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. షాద్‌నగర్ ప్రాంతం  సముద్రపట్టానికి 565 మీటర్ల ఎత్తులో ఉండగా.. వ్యవసాయానికి సాగునీరు లేక రైతులు అప్పులు చేసి మరీ బోర్లు వేయిస్తున్నా చుక్క నీరొచ్చే పరిస్థితి లేక రైతులు కూలీగా మారుతున్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ఈ ప్రాంతంలో నిర్మిస్తామని గత పాలకులు, నేటి పాలకులు ప్రజలకు హామీ ఇచ్చినా ఫలితం శూన్యం. డబుల్  బెడ్ రూమ్ ఇండ్లు పేద ప్రజలకు ఇవ్వకపోవడంతో నిరుపయోగంగా మారి, ఇల్లు లేని నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారు.

### జిల్లాకు కాలుష్య ముప్పు

బడా పెట్టుబడిదారులు ఈ ప్రాంతంలో పెద్దపెద్ద పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు కాలుష్యాన్నిచ్చి రోగాల పాలు చేస్తున్నారు తప్ప యువతకు ఉపాధి అవకాశాలు మాత్రం కల్పించడం లేదు. ప్రభుత్వాసుపత్రుల్లో సరైన వైద్య సిబ్బంది సరైన సౌకర్యాలు లేక ఆస్పత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో గిరిజన తండాలకు రోడ్డు మార్గాలు లేవు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు సరిపడా సిబ్బంది లేక పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారింది. ఇలా రంగారెడ్డి జిల్లాలో సమస్యలు తాండవిస్తున్నాయి. ప్రజలకు ఇచ్చిన హామీలను పాలకులు నెరవేర్చకపోవడంతో సంవత్సరాల కొద్ది  పెండింగ్‌లోనే ఉంటున్నాయి. కల్వకుర్తి ప్రాంతంలో రైతులు భూ సమస్యలతో సతమతమవుతున్నారు. గ్రామీణ ప్రాంత గిరిజన తండాలకు రోడ్డు రవాణా సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న దుస్థితి నెలకొంది. ఎల్బీనగర్ ప్రాంతంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో భారీ వర్షానికి కాలనీలు మొత్తం నీటిమయంగా మారుతున్నాయి. ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. పేరుకే రంగారెడ్డి ఫైనాన్షియల్ జిల్లా కానీ.. అభివృద్ధికి మాత్రం ఇంకా ఆమడ దూరంలోనే ఉంది.
















## కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు గా కుండే వెంకటేష్



ఉప్పల్ నవంబర్ 18 (జనంసాక్షి): ఉప్పల్ పోచమ్మ దేవాలయంలో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో, అన్ని జిల్లాల నాయకులు కలిసి నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కుండె వెంకటేష్ కురుమ రాష్ట్ర అధ్యక్షులుగా, గొరిగె నర్సింహా కురుమ గౌరవ అధ్యక్షులుగా, కౌడే పోచయ్య కురుమ గౌరవ సలహాదారులుగా, నోముల ప్రసన్న కుమార్ కురుమ గౌరవ న్యాయ సలహాదారులుగా నియమితులయ్యారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



శామీర్ పేట (జనంసాక్షి): శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద సిద్దిపేట వాస్తవ్యులు శామీర్ పేట పరిధిలోని పుట్నాని విల్లాలో ఉంటున్న పన్యాల మహిపాల్ రెడ్డి - అపర్ణ దంపతులు, వారి కూతురు సౌమ్య రెడ్డిలు అన్నదానం చేపట్టగా పల్లవి స్కూల్ మాధవరెడ్డి 25 కిలోల బియ్యం అందజేశారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

### మూడు బిల్డింగ్‌లు సీజ్




మల్కాజిగిరి,నవంబర్18(జనంసాక్షి): నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారి బాల శ్రీనివాస్ హెచ్చరించారు. డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా ఆదేశానుసారం అనుమతులు లేని నిర్మాణాలు, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాల పై టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలను గుర్తించి సీజ్ చేశారు. టౌన్ ప్లానింగ్ అధికారి బాల శ్రీనివాస్ మాట్లాడుతూ, యాప్రాల్‌లో ఒక వ్యక్తి నివాస అనుమతులు పొంది, వాటికి విరుద్ధంగా వాణిజ్య భవనం నిర్మించారు.శైలి గార్డెన్‌లో పాత భవనంపై రెండు అదనపు అంతస్తు లతోపాటు పెంట్ హౌస్ నిర్మాణం, నే రెడ్ మెట్ లోని ఆర్కే పురంలో నిబంధనలకు విరుద్ధంగా రెండు అదనపు అంతస్తులు నిర్మించారు. సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి పోలీసుల సహకారంతో బిల్డింగ్ లను సీజ్ చేశామని తెలిపారు.ఇవే కాకుండా మరికొన్ని ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలను గుర్తించి వారికి కూడా నోటీసులు జారీ చేశామని తెలిపారు.ప్రజలు టౌన్ ప్లానింగ్ నిబంధనలను తప్పకుండా పాటించాలని, లేని పక్షంలో నిర్మాణం ఏ దశలో ఉన్నా కూల్చివేతల తోపాటు భవనాన్ని సీజింగ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి సంగీత, న్యాక్ ఇంజనీర్ ప్రజ్వల్, కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### మొబైల్ షాప్స్ ఓనర్స్ సంఘటితంగా ఉండి,

## పోలీసుల సూచనలు పాటిస్తూ కార్యకలాపాలు నిర్వహించాలి

- సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజ్
- ఇబ్రహీంపట్నం మొబైల్, యాక్సెసరీస్ ఎలక్ట్రానిక్స్ షాప్స్ అసోసియేషన్ సమావేశం




ఇబ్రహీంపట్నం, నవంబర్18 (జనంసాక్షి): ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని వైష్ణవి గార్డెన్స్ లో మంగళవారం ఇబ్రహీంపట్నం మొబైల్ యాక్సెసరీస్ ఎలక్ట్రానిక్స్ షాపు ఓనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా అసోసియేషన్ అధ్యక్షులు నాయిని మహేష్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ..... ప్రతి వ్యాపారంలో వ్యాపారస్తులు, వివిధ షాపుల యజమానులు సంఘటితంగా ఉండడం అవసరం,ఇబ్రహీంపట్నం మొబైల్ అక్సిసరీస్, ఎలక్ట్రానిక్స్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం నిజంగా అభినందించదగ్గ విషయమని,మొబైల్ షాప్ సమస్యలపై పోలీసుల సహకారం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు.ఒకరి ఆధార్ కార్డు పై ఆ వ్యక్తి కి తెలియకుండా వేరొకరికి అదే ఆధార్ కార్డు తో సిమ్ కార్డును కొంతమంది షాప్ఓనర్స్ డబ్బుకు ఆశపడి ఇవ్వడం జరుగుతుందని,అలా చేస్తే షాప్ యజమాని సైతం బాధ్యులు అవుతారని హెచ్చరించారు.దొంగ ఫోన్లను సైతం మొబైల్ ఫోన్ షాప్స్ యజమానులు లాక్ తీయడం,మొబైల్ నుండి అమౌంట్ డ్రా చేసి ఇవ్వడం షాప్ యజమానులు తెలియకుండనే సర్వీస్ ఇవ్వడం జరుగుతుందని ఇలాంటివి చేయకూడదని సూచించారు. అధ్యక్షులు నాయని మహేష్ మాట్లాడుతూ...వినియోగదారులకు మంచి సర్వీస్ అందించడం, సరైన విధానంలో మాట్లాడడం, షాప్ ఉండే ప్రతి వస్తువు, మొబైల్ ఫోన్స్, స్పేర్ పార్ట్స్ గూర్చి ప్రతి షాప్ లో వివరించడం జరుగుతుందని, తెలిసి ఏ షాప్ ఓనర్ కూడా దొంగ ఫోన్లు కొనడం జరగదని తెలిపారు. స్పేర్ పార్ట్స్, రిపేర్ కు మొబైల్ షాప్ ఓనర్స్ అందరూ ఒకే నిర్ణీత ధర నిర్ణయించి అమ్మకాలు జరపాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సూరమోని సత్యనారాయణ, చెరుకూరి మహేందర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రావుల యాదగిరి, విద్యాసాగర్ జనరల్ సెక్రెటరీ ఎండి సజద్ ట్రెజరీ రాము పలు షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు కొట్టివేయాలని

### డీజీపీకి ఎమ్మెల్యే వినతి



మల్కాజిగిరి, నవంబర్ 18 (జనంసాక్షి): మల్కాజిగిరి కి చెందిన బీఆర్ఎస్ నాయకుల మీద అక్రమంగా పెట్టిన కేసులను కొట్టివేయాలని బిఆర్ఎస్ నాయకులతో కలిసి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మంగళవారం తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డిని కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.గత కొద్దిరోజుల క్రితం అల్వాల్ లో బోనాల చెక్కుల పంపిణీలో బీఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్ పై దాడి చేయడమే కాకుండా అతనిపై అక్రమంగా 11 కేసులను కాంగ్రెస్ నాయకులు పెట్టించారని ముమ్మాటికి అవి అక్రమంగా కేసులు పెట్టినవేనని డిజిపి దృష్టికి తీసుకెళ్లారు.బిఆర్ఎస్ నాయ కుల మీద పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు.

## 250 మందికి కంటి వైద్య పరీక్షలు

## 66 మందిని కంటి శస్త్ర చికిత్సకు రిఫర్

### డిప్యూటీ డిఎంహెచ్వో రవీందర్ యాదవ్




బొంరాస్ పేట,నవంబర్ 18(జనంసాక్షి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి మండల పరిధిలోని ప్రజల నుండి విశేష స్పందన లభించిందని డిప్యూటీ డిఎంహెచ్వో రవీందర్ యాదవ్ అన్నారు.మొత్తం 250 మందికి వివిధ రకాల కంటి పరీక్షలు నిర్వహించి,కంటి అద్దాలు అందజేయడం జరిగిందని,66 మందికి మెడిసిన్ రిఫర్ చేసి కంటి శస్త్ర చికిత్సకు ఎంపిక చేసి బస్సులో హైదరాబాదు తీసుకెళ్లడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకన్ గౌడ్,మండల వైద్యాధికారి హేమంత్ కుమార్,డిపిఎం నర్సింలు,ఇన్చార్జి ఏపిఎం గోపాల్, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది బాలరాజు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి,మల్లేష్,సిసిలు రామచంద్రయ్య,యాదయ్య,సునీత, భీములు,కృష్ణ, జర్నమ్మ,అకౌంటెంట్ సునీత,మండల వైద్య సిబ్బంది,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా దుండిగల్


### కమిషనర్ ఆధ్వర్యంలో సిబ్బందిచే ప్రతిజ్ఞ



నిజాంపేట్ నవంబర్ 19(జనంసాక్షి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ ఆఫీస్ నందు మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ , మున్సిపల్ అధికారులు, స్టాఫ్ అందరితో మంగళవారం మాదకద్ర వ్యాల నిరోధక ప్రతిజ్ఞ 2025 నినాదాలతో ప్రతిజ్ఞ చేయించారు , అందరూ మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామి అవ్వాలని, అదేవిధంగా డ్రగ్స్ రహిత జీవనశైలనే అనుకరిస్తూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని, డ్రగ్స్ అమ్మకం కొనుగోలు,అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో అందరం భాగస్వామి అవ్వాలని అందరి చేత ప్రతిజ్ఞ చేయించినారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ బి లక్ష్మయ్య, వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## కనెక్టికట్ నాట్స్ కార్యక్రమంలో జితేందర్ మెరుగు

రాజేంద్రనగర్,నవంబర్ 18 (జనంసాక్షి) : నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) కనెక్టికట్ స్టేట్ చాప్టర్ కార్యక్రమంలో జితేందర్ మెరుగు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. తన అమెరికా పర్యటనలో భాగంగా మిత్రబృందం ఆహ్వానం మేరకు హాజరైన ఆయన, నాట్స్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. సమావేశం అనంతరం జరిగిన చర్చలో తెలంగాణ రైజింగ్ 2047, మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎన్ఆర్ఐలు కూడా భాగస్వామ్యం కావాలని సూచించారు. రాష్ట్ర పురోగతిపై ఎన్ఆర్ఐలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాట్స్ ఛైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, ప్రెసిడెంట్ శ్రీహరి మందాడి, కో ఆర్డినేటర్ శ్రీమాన్ ముప్పనేని, నరేన్ రెడ్డి పాల్గొన్నారు.



# చెడు వ్యసనాల ద్వారా జీవితాలు చిన్నాభిన్నం

- మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి
- విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- ఎక్సైజ్ సీఐ రాణి

**తాండూరు నవంబర్ 18(జనంసాక్షి)** చెడు వ్యసనాల ద్వారా జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి పేర్కొన్నారు.నశా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం తాండూర్ మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైనార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రతిజ్ఞ, పోస్టర్ ఆవిష్కరణ, మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమంచేపట్టారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి, ఎక్సైజ్ సీఐ ఎన్.రాణి, మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శంకర్ నాయక్, ఎక్సైజ్ అధికారులు రవికుమార్, నిజముద్దీన్, టీఎంసీ రాజేంద్రప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటయ్య,టీపీబి వోలు ప్రియా, నరేష్, వంశీధర్,ఈ ఈ ప్రవీణ్ కుమార్, వార్డ్ ఆఫీసర్లు, కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ రాణి మాట్లాడుతూ యువత, విద్యార్థులు మాదకద్ర వ్యాల జోలికి వెళ్ళ వద్దని, మత్తు పదార్థాలు ఎక్కడన్నా విక్రయిస్తే సమాచారాన్ని అందజేయా లని




కోరారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ యాద గిరి మాట్లాడు తూ రకరకాలుగా వస్తున్న మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండా లని, అమ్మానా న్నల కోరుకున్న కోరికలను నెరవేర్చే మార్గంలో వెళ్లాలని ఆయన విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే హనీని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సెక్షన్ల అధికారులు, వార్డు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న 11 పాఠశాలలకు కొత్త భవనాలు మంజూరు

ఎంఈఓ హరిలాల్,ఏఈ శ్రీనివాస్



**బొంరాస్ పేట, నవంబర్ 18(జనంసాక్షీ):** మండల పరిధిలోని బురాన్ పూర్, మదన్ పల్లి,సాలిండాపూర్,మెట్లకుంట,లోతుకుంటతండ,నాందార్ పూర్, వడిచర్ల, రేగడిమైలారం,మూడు మామిళ్ళ తండ, సీపీఎస్ బొంరాస్ పేట,లింగన్ పల్లి గ్రామాలలోని 11 శిథిలావస్థకు చేరిన పాఠశాలలకు కొత్త భవనాలు మంజూరు కావడం జరిగిందని ఎంఈఓ హరిలాల్,ఏఈ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం 11 శిథిలావస్థకు చేరిన పాఠశాలలను సందర్శించారు. పలు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎంఈఓ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనము, వారానికి మూడుసార్లు గుడ్లు అందించాలని ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులను ఆదేశించారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి తరగతి గదిలో టిఎల్ఎం ఉపయోగించి విద్యాబోధన కొనసాగించాలన్నారు.బురాన్ పూర్ తాండాలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.వారి వెంట సీఆర్పీ సొమ్లా ఉన్నారు.

## ఘనంగా త్రయ వాడోర్ఫ్ ఇన్స్పైర్డ్ స్కూల్ ప్రారంభోత్సవం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న :మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**శంకర్ పల్లి నవంబర్ 18 (జనంసాక్షి):** మండలంలోని మీర్జాగూడ పరిధిలోని మియా ఖాన్ గడ్డలో త్రయ వాడోర్ఫ్ ఇన్స్పైర్డ్ స్కూల్ ని రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి యాజమాన్యంతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఓ ఆర్ఆర్ తోపాటు రీజనల్ రింగ్ రోడ్ పనులు సంవత్సరం లోపే ప్రారంభించబోతున్నాం. మోకిలా , శంకర్ పల్లి అభివృద్ధిలో దూసు కుపోతున్న తరుణంలో తన మిత్రుడు ఇక్కడ స్కూల్ త్రయ ప్రారంభించడం ఆనం దంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్లోక ఫౌండర్ నిర్మల,త్రయ స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ అస్మత్‌పేట్‌లో కార్డెన్ సెర్చ్



**అల్వాల్, నవంబర్ 18 (జనంసాక్షి):** సైబరాబాద్ కమిషనరేట్ మేడ్చల్ జోన్ అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అస్మత్‌పేట్ హరిజనబస్తి, సిక్కులబస్తిలో మంగళవారం రాత్రి భారీగా కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీసీపీ కోటిరెడ్డి పర్యవేక్షించారు. పేట్ బషీరాబాద్ ఏసీపీ బాల గంగిరెడ్డి, మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి, అల్వాల్ సీఐ ప్రశాంత్, డీఐ తిమ్మప్ప, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శంకరయ్యతో పాటు ఎస్ఓటీ, సీసీఎస్, ఉమెన్ సింగ్ బృందాలు పాల్గొన్నారు. మొత్తం 250 మంది పోలీసు సిబ్బంది పాల్గొని దాదాపు 450 ఇండ్లను పరిశీలించారు. తనిఖీల్లో పత్రాలు లేని 22 వాహనాలు, బెల్ట్ షాపుల నుండి 46 లీటర్ల మద్యం, పది క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా 130 వాహనాలపై ఉన్న రూ.50 వేల పెండింగ్ చాలాన్లను వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు

## పీర్జాదిగూడలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



**బోడుప్పల్-నవంబర్ 18 (జనంసాక్షి):** పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించడంపై అవగాహన కల్పించడంతోపాటు, అందరూ మాదకద్రవ్యాల వ్యసనం నుండి దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ శోభా శంకర్, డి.ఈ. సాయినాథ్ గౌడ్, ఏ.ఈ. వినీల్ కుమార్ గౌడ్, మేనేజర్ క్రాంతి కుమార్, ఆర్వో కిషోర్ కుమార్, జే.ఏ.ఓ. సుమలత గార్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది కూడా ఉత్సాహంగా పాల్గొని, వ్యసన విముక్త సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉంటామని తెలిపారు.

## రాజేంద్రనగర్‌లో భారీ కార్డెన్ సెర్చ్

వాహనాలు, మద్యం సీజ్



**రాజేంద్రనగర్, నవంబర్ 18 (జనంసాక్షి):** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డీసీపీ యోగేష్ గౌతమ్ నేతృత్వంలో మంగళవారం తెల్లవారుజామున భారీ కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఉదయం 4 గంటలకు ప్రారంభమైన ఈ తనిఖీల్లో అదనపు డీసీపీ, ముగ్గురు ఏసీపీలు సహా మొత్తం 250 మంది పోలీసులు పాల్గొన్నారు. ఎర్రబోడ, పిఎన్‌టిఎం కాలనీల్లో ఇంటింటా వెదకడం, వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 38 వాహనాలు, 40 లీటర్ల అక్రమ మద్యం సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. వాహనదారులు సరైన పత్రాలు సమర్పిస్తే వాహనాలు తిరిగి అప్పగిస్తామని డీసీపీ స్పష్టం చేశారు. డ్రగ్స్ తనిఖీల్లో పిఎన్‌టిఎం కాలనీలో 10 ఇండ్లలో 36 మందికి పరీక్షలు నిర్వహించగా, ఎవరికి డ్రగ్స్ వినియోగ నిర్ధారణ కాలేదని పేర్కొన్నారు. అదే సమయంలో సూడాన్, యుగాండా దేశాలకు చెందిన ఒక మహిళతో పాటు ఇద్దరు వ్యక్తుల పాస్‌పోర్టులు, వీసా గడువు ముగిసినట్లు గుర్తించినట్లు ఆయన వెల్లడించారు.ఈ ప్రాంతంలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తున్నట్లు డిసిపి తెలిపారు.

## నశా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్ఎంబీఏ) కింద నీజాంపేట్ మునిసిపల్ కార్పోరేషన్‌లో ప్రత్యేక ప్రతిజ్ఞ కార్యక్రమం




**నిజాంపేట్ నవంబర్ 18(జనంసాక్షి):** నశా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్ఎంబిఏ) కార్యకలాపాల భాగంగా 2025 నవంబర్ 18న మంగళవారం నీజాంపేట్ మునిసిపల్ కార్పోరేషన్‌లో ప్రత్యేక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. మత్తు దుర్వినియోగం సమాజంపై చూపే హానికర ప్రభావాలపై అవగాహన పెంచడం, ఆరోగ్యవంతమైన మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రజలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. కార్యక్రమంలో కమిషనర్ , ఏఎంసి, ఆర్ ఓ , మేనేజర్ మునిసిపల్ సిబ్బంది విశేషంగా పాల్గొని జాతీయ మిషన్‌కు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ , మత్తు వ్యసనం ముఖ్యంగా యువ తలో వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, దీనిని అరికట్టేందుకు సమిష్టి చర్యలు అవసరమని పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమాలు, సమయా నుకూల జోక్యం, కఠినమైన అమలు చర్యలు మత్తు పదార్థాల వినియోగాన్ని తగ్గించడంలో కీలకమని వారు తెలిపారు. అదనంగా, ప్రజలకు చైతన్యం కల్పించడం, సానుకూల జీవనశైలిని ప్రోత్సహించడం, వ్యసనంతో బాధపడుతున్నవారికి సహాయక వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. కార్యక్రమం చివరగా, ఆరోగ్యవంతమైన, మత్తు రహిత నీజాంపేట్ మునిసిపల్ కార్పోరేషన్ సాధనలో అందరూ ఐక్యంగా ముందుకు రావాలని ప్రతిజ్ఞ చేసి పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.

**నిజాంపేట్ నవంబర్18 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరి ష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం పలు శుభ కార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.



# వరి కోతకు రైతుల ఇక్కట్లు

## బురద పొలాలు, హార్వెస్టర్ల కరువు, కల్లాల లేమి, తూకం మొండి చేయి

- బురదలో చిక్కుకున్న హార్వెస్టర్లు.. ధరలు ఆకాశమే
- రోడ్లే కల్లాలు.. ధాన్యం ఆరబోస్తూ రాత్రులు జాగారం
- కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన తూకం వేయడం లేదని రైతుల ఆవేదన
- ఆరుగాలం కష్టపడి పండించిన రైతుల్లో నిరాశ



**బొంరాస్ పేట,నవంబర్ 18( జనం సాక్షి):** వరి నాటు వేసినప్పటినుండి చివరికి ఆరుగాలం కష్టపడి చేతికొచ్చిన వరి పంటను కోసేందుకు రైతులు పడుతున్న కష్టాలపై జనం సాక్షి ప్రత్యేక కథనం.. మండల పరిధిలో వర్షాలు సమృద్ధిగా కురిసి భూ గర్భ జలాలు పెరిగి చెరువులు,కుంటలు నిండుకుండలా మారడంతో రైతులు వరి పంటను అత్యధికంగా సాగు చేశారు.రైతులు పండించిన పంటను కోసేందుకు అనుకూలంగా మండల పరిధిలో యంత్రాలు తగిన స్థాయిలో లేకపోవడంతో పొరుగు జిల్లాలు,ఇతర రాష్ట్రాల నుండి తీసుకురావాల్సిన దుస్థితి ఏర్పడింది.అన్ని గ్రామాల్లో ఒకేసారి పంటలు కోతకు రావడంతో హార్వెస్టరు యంత్రాల కోసం రైతులు ఎదురుచూస్తూ రోజుల తరబడి యంత్రాల యజమానుల చుట్టూ తిరుగుతున్నారు.

### బురదమయమైన పొలాలు

గత నెల వరకు వర్షాలు సమృద్ధిగా కురవడంతో వరి పంట పొలాలు బురదమయంగా మారి హార్వెస్టర్లు బురదలో దిగబడుతున్నాయి. దీంతో రైతు గతంలో గంటకు రూ.2,500 నుండి 2,700 వరకు వసూలు చేయగా, ప్రస్తుతం యంత్రాల కొరత కారణంగా రూ.2, 800 నుండి 3,300 వరకు వసూలు చేస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కల్లాలు లేక బీటీ రోడ్లపై ఆరబెడుతున్న రైతులు

యంత్రం సహాయంతో వరి కోసిన రైతులకు వరి పంట ఆరబెట్టెందుకు కల్లాలు లేకపోవడంతో బీటీ రోడ్లనే కల్లాలుగా మార్చుకొని ధాన్యం ఆరబెడుతున్నారు.ఆరబెట్టిన ధాన్యము కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన అధికారులు తూకాలు వేయడం ప్రారంభించకపోవడంతో రైతులు వరి కుప్పల దగ్గర రాత్రుళ్ళు చలికి జాగరణ చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వరి ధాన్యము తూకము వెంటనే ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.నిర్వాహకులను అడగగా రైస్ మిల్ కేటాయించలేదని సమాధానం ఇస్తున్నారు.

### ఆరుకాలం కష్టపడి పండించిన పంట కోసేందుకు ఇబ్బందులు

ఆరుగాలం కష్టపడి సుమారు 2 ఎకరాలు వరి పంట పండిస్తే వర్షాలు కురిసి పొలాలు బురదమయం కావడం,హార్వెస్టర్ల కొరతతో వారం రోజుల నుండి పని వదులుకొని యంత్రాల చుట్టూ తిరుగుతున్న యంత్రాల కొరత కారణంగా పొలాలు కోసే పరిస్థితి లేకుండా పోతుంది.



**– మెట్లకుంట గోపాల్ ఏర్పుమళ్ళ**

# మత్తు వదిలి మంచి పౌరులుగా ఎదగండి

- యువత సేవలు దేశానికి అవసరం
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 18 (జనం సాక్షి):** మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సమాజానికి తోడ్పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మత్తుపదార్థాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోరాదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం అనంత గిరిపల్లి తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రేసిడెన్షియల్ (బాలుర) పాఠశాల మరియు కళాశాల నందు శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన (నషా ముక్త్ భారత్ ) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించరాదని, పిల్లలు పెద్దలు ఈ విషయంలో బాధ్యతగా ఉండాలని, ఆయన పేర్కొన్నారు.మత్తు పదార్థాలు వాడటం వలన గుండె జబ్బులు అన్ని అవయవాలు పాడవటానికి కారణమవుతాయని, ప్రపంచం మిమ్మల్ని ఆరోగ్యవంతులుగా చూడాలన్న మత్తుపదార్థాల జోలికి వెళ్లకూడదని ఆయన అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు తీసుకున్న, తీసుకున్నట్టు కనిపించిన సమాచారం ఇవ్వాలన్నారు. నిషేధిత పదార్థాలను తీసుకోవడం తప్పు ,జీవితం బాగుండాలంటే కష్టపడి చదువుకోవాలని, చదువు వదిలేసి మత్తుకు అలవాటు పడితే జీవితాంతం ఇబ్బందులకు గురికావలసి వస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారని, అందువల్ల క్రమశిక్షణతో, ఓపికగా చదువుకోవాలని, మంచి పౌరులుగా ఎదగాలని, చదువుతోపాటు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాల్సిన అవసరం ఉందని అన్నారు.జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ నిషా యుక్త భారత్కార్యక్రమము పై పూర్తి అవగాహనా కలిగి ఉండాలని, రాష్ట్రయువత డ్రగ్స్ రహిత రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఆరోగ్యంగా ఉండాలన్నారు.విద్యార్థులకు ఎవరైనా ఏమైనా పదార్థాలు ఇచ్చినచో తీసుకోకూడదని, ఈ విషయాన్ని వారి పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు ప్రధాన ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. దేశ భవిష్యత్తు యువత పైనే ఆధారపడి ఉందని, యువత చెడు అలవాట్లకు గురి కాకూడదని బానిస కావద్దని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డ్రగ్స్ కహిత జీవన శైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడ కుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం,కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలుయ చేస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణా ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ను విడుదల చేశారు .ఈ కార్యక్రమం లో జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ నరసింహారావు , సిబంది తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో జీవితాలు ఆగమ్యగోచరం

### ఎక్సైజ్ ఇన్చార్జ్ సిఐ రాణి

**తాండూరు నవంబర్18(జనంసాక్షి) :** మాదకద్రవ్యాలతో జీవితాలు ఆగమ్యగోచరంగా మారుతాయని ఎక్సైజ్ ఇన్చార్జ్ సిఐ రాణి పేర్కొ న్నారు. నాశముక్తి భారత్ అభియాన్లో భాగంగా మంగళవారం పట్టణంలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు మత్తు మరియు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల గురించి , వాటి వలన కలిగే నష్టాల గురించి ఇంచార్జ్ ఎక్సైజ్ సీఐ రాణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్చార్జ్ సిఐ రాణి మాట్లాడుతూ యువత డ్రగ్స్ జోలికి వెళ్లకూడదని పోతే వాటికి అడిక్ట్ అవుతారని సూచించారు. దానివలన జీవితాలు నాశనం అవుతాయని తెలిపారు. జూనియర్ కాలేజ్ విద్యార్థులచే డ్రగ్ జోలికి వెళ్ళమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ ఎస్ఐలు నిజాము ద్దీన్, రవి కుమార్, సిబ్బంది భీమయ్య రవి కిషోర్ మహేష్ సతీష్ మరియు కాలేజ్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు,కాలేజీ సిబ్బంది మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బందిలు పాల్గొన్నారు.






## కోట్‌పల్లి రెవిన్యూ ఆఫీస్ తనిఖీ అదనపు కలెక్టర్

**కోట్ పల్లి నవంబర్ 18 (జనంసాక్షి):** కోట్ పల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మంగళవారం నాడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సిబ్బందికి అనేక సూచనలు చేశారు. రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యాలయంలోని రికార్డు గదిని పరిశీలించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జాగ్రత్తగా రికార్డులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాదా బయానామాలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ యూసఫ్ ఖాన్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెడిస్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



**కోట్ పల్లి నవంబర్ 18(జనంసాక్షి):** కోట్ పల్లి మండల కేంద్రంలో ఎన్నారం గ్రామంలో మంగళవారం మెడిస్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ స్వామిదాస్ ఆదేశాల మేరకు మెడికల్ క్యాంప్ నిర్వహించారు గ్రామ ప్రాంతాల్లో రోగాల పట్ల అవగాహనా కల్పించేందుకు ప్రతివారము ఇలాంటి క్యాంపులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు సుమారు 170 మంది పెషేంట్ ఈ క్యాంపుకి హాజరు అయ్యారు గైనాకలజిస్ట్,పీడియాట్రీషియన్, ఆర్థోపెడిషియన్, ఆప్తాల్మాలజీ, జనరల్, పెషేంట్లను చూసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామిదాస్ మేనే జింగ్ డైరెక్టర్, డాక్టర్ వెంకటేశ్వర్లు,డాక్టర్ లత,డాక్టర్ రష్మిక,డాక్టర్ రవితేజ,డాక్టర్ గోవర్ధన్,హాస్పిటల్ సిబ్బంది, ఎం బాల్ రెడ్డి,కె రమేష్,యు రమేష్,యాదయ్య,కె సాయి,పద్మ,ప్రవణ్య,ల్యాబ్ ఇంచార్జ్ గోపాల్,క్యాంప్ ఆర్గనైజేషన్ జడల గోవర్ధన్, గ్రామం పెద్దలు మాజీ ఎంపీటీసీ పట్లోళ్ల నర్సింహా రెడ్డి,కె నాగిరెడ్డి,ఎం భాలేష్,ఎస్ ముకుంద్,జి దేవయ్య, బేగరి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల్‌ను ప్రశంసించిన హైడ్రాకమిషనర్ రంగనాథ్

### విద్యార్థులను బాధ్యత యుత పౌరులుగా తీర్చిదిద్దడం ఆదర్శం.




**మొయినాబాద్, జనం సాక్షి :** విద్యార్థులను బాధ్యత ఇతంగా ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేస్తున్న స్వామినారాయణ్ గురుకుల్ సమస్త ఎంతో ఆదర్శంగా ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు.శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ హైదరాబాద్ ఆర్గనైజర్ అయిన సాధు శుక్వల్లభ్‌దాస్ హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఆస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ హైడ్రాకమిషనర్ శ్రీ ఎ.వి. రంగనాథ్, ఐ.పి.ఎస్. ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్వల్లభస్వామిజీ వైదిక మంత్రాలు మరియు స్వస్తివాచనం పఠిస్తూ కమిషనర్‌కు ఆశీస్సులు అందించడంతో సమావేశం ప్రారంభమైంది. అంకితభావం మరియు నాయకత్వంపై తమ అమూల్యమైన మాటలతో అధ్యాపకులను ప్రేరేపించడానికి త్వరలో గురుకుల క్యాంపస్‌ను సందర్శించాల్సిందిగా స్వామిజీ కమిషనర్‌ను అభ్యర్థించారు. కమిషనర్ రంగనాథ్ ఈ అభ్యర్థనను సంతోషంగా అంగీకరించి, సంస్థను తప్పకుండా సందర్శిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ తమ హృదయపూర్వక కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ, శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ పూర్వ విద్యార్థి అయిన తన కుమారుడు కౌశిక్, ఒక ఆదర్శప్రాయమైన మానవుడిగా, దేశానికి బాధ్యతాయుతమైన పౌరుడిగా ఎదిగాడని, ఇది గురుకుల్ యొక్క వ్యక్తిత్వ వికాసంలో విజయాన్ని స్పష్టంగా చాటిచెప్తోందని తెలిపారు. శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ ట్రస్ట్ 77 సంవత్సరాల చరిత్ర కలిగిన లాభాపేక్ష లేని సంస్థ. ఇది విద్యా నైపుణ్యానికి, దేశ వారసత్వం, సంస్కృతి మరియు విలువలను పెంపొందించడానికి అంకితం చేయబడింది. ప్రస్తుతం ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 65ం క్యాంపస్‌లలో 1,25,000 మందికి పైగా విద్యార్థులకు సేవలు అందిస్తోంది దీంతో సుఖ వల్లపు స్వామీజీ హైడ్రా కమిషనర్ రంగనాథ్ మర్యాదపూర్వకంగా తమను ఆదరించి అభిమానించినందుకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

# శేరిలింగంపల్లిలోని 64 చెరువులను అద్భుతంగా తీర్చిదిద్దుతాం

## అరికెపూడి



**శేరిలింగంపల్లి, నవంబర్ 18 (జనంసాక్షి) :** భవిష్యత్తు తరాలకు ఆస్తులుకాదు మంచి ఆరోగ్యం ,ప్రశాంత జీవితం ఇవ్వాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని రాష్ట్ర ప్రజాపతుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధి ఖానమేట్‌లో గల తమ్మిడి కుంట చెరువు వద్ద డివిజన్ కార్పొరేటర్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన మానవహార కార్యక్రమంలో మంగళవారం హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర మీడియా కమ్యూనికేషన్ విభాగం చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, చెరువుల సుందరికరణ తో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసిపట్టాల్సిన అవసరం ఉందన్నారు. చెరువుల జలకళతో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే తన ధ్యేయంగా పనిచేస్తానని, చెరువులను కాపాడితే అవి తిరిగి మనల్ని రక్షిస్తాయని, జీవ వైవిధ్యం పెరుగుతుందని, పక్షుల వలసలు మొదలవుతాయని ఆయన వివరించారు. చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసేవారు గొప్ప స్ఫూర్తి దాతలుగా ఆయన అభివర్ణించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోగల అన్ని చెరువుల రూపురేఖలు తప్పకుండా మారుతాయని, ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే తన లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు హైడ్రా ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ మరియు పరిరక్షణ కొనసాగిస్తున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసే క్రమంలో భారీ మానవహారాన్ని నిర్మించి సంఘీభావం ప్రకటించారు. తమ్మిడికుంట చెరువు పునరుద్ధరణకై ప్రభుత్వం, హైడ్రా భాగస్వామ్యంతో చేసిన ప్రయత్నాలు అర్ధవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలవో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుందన్నారు. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింప జేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాగా ఇది నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, విద్యార్థులు మరియు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించండి : ముషం నరహరి



**హయత్ నగర్, నవంబర్ 18 (జనం సాక్షి) :** దేశంలో చేనేతపై ఆధారపడిన లక్షలాది కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా ప్రాణాలు పణంగా పెట్టి సాధించిన పథకాలైన జాతీయ చేనేత బోర్డు, హాండిక్రాఫ్ట్ బోర్డు, మహాత్మా గాంధీ బునకర్ భీమా యోజన, ఐసిఐసిఐ లాంబార్డ్ హెల్త్ స్కీమ్, హౌస్ కామ్ వర్క్ షెడ్ పథకాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేయడాన్ని తెలంగాణ చేనేత సంఘం రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి ఖండించారు. మంగళవారం హయత్ నగర్ లో జరిగిన చేనేత సమావేశం లో ముషం నరహరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమ ముడి సరుకులైన రంగులు, రసాయనాలతో పాటు చేనేత చీరలపై జి యస్ టి విధించి చేనేత పరిశ్రమను చావు దెబ్బ తీసిందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను తిరిగి పునరుద్ధరించాలని, చేనేత పరిశ్రమ ముడి సరుకులైన నూలు, రంగులు, రసాయనాలు, చేనేత వస్త్రాలపై జి యస్ టి ని పూర్తిగా రద్దు చెయ్యాలని, చేనేత కళను ప్రోత్సహించి చేనేత వస్త్ర పరిశ్రమను ఆదుకొని, చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి హామీ మేరకు చేనేత కార్మికుల రుణమాఫీ తక్షణం అమలు చేయాలని వారు కోరారు. జియో టాగ్ ఉన్న చేనేత కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా చేనేత భరోసా పథకం అమలు చేయాలని ఈ డిమాండ్ల సాధన కోసం నవంబర్ 20 వ తేది న నాంపల్లి లోని చేనేత కమిషనర్ కార్యాలయం ముందు జరగబోయే ధర్నాను జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు.

## కుక్కను తప్పించబోయి వ్యక్తి మృతి



**యాచారం, నవంబర్ 18 (జనం సాక్షి):** బైక్ పై వెళ్తున్న ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు కుక్కను ఢీకొట్టడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మరణించారు. చౌదర్పల్లి కి చెందిన మృతుని సోదరుడు మహమ్మద్ ఫిరోజ్ ఫిర్యాదు మేరకు సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చౌదర్పల్లి గ్రామానికి చెందిన ఎండి అజీజ్ 39 మంచాల మండలంలోని చీదేడు గ్రామంలో ఉంటూ మంగళపల్లి రైస్ మిల్లులో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే ఈనెల 17న తన విధులు ముగించుకొని స్ప్లెండర్ ద్విచక్ర వాహనం (టీఎస్ 08 ఈఎస్2485) పై చీడెడ్ వెళ్తుండగా గడ్డ మల్లయ్య గూడెం చేరుకోగానే అంతలోనే ప్రమాదవశాత్తు ఓ వీధి కుక్క అడ్డు రావడంతో కుక్కను ఢీకొట్టాడు. వెంటనే అజీజ్ కింద పడిపోగా తనకు బలమైన గాయాలయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తి అంబులెన్స్ కు సమాచారం అందించగా అంబులెన్స్ నిర్వాహకులు అక్కడికి చేరుకోవడంతో అంతలోనే ఆయన మరణించినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కొడంగల్ ,నవంబర్ 18( జనం సాక్షి)** దళారులను నమ్మి మోసపోవద్దని మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, పిఎసిఎస్ చర్మెన్ వెంకట్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బోడా వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల మాటూరు గ్రామములో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించాలి అన్నారు. కార్యక్రమంలో రాజేందర్ రెడ్డి, మాణిక్యప్ప,రాములు,నర్సప్ప,శ్యామప్ప, తదితరులు పాల్గొన్నారు.



## తుర్కపల్లిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**శామీర్‌పేట్ (జనంసాక్షి) :** అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గల తుర్కపల్లి గ్రామంలో బాలల బంగారు భవిష్యత్ కోసం గో ఇండియా ట్రస్ట్ ఎల్లప్పుడు ముందుండి పని చేస్తునదని గో ఇండియా ట్రస్ట్ ఇంచార్జి జాన్ అన్నారు. నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా అలియాబాద్ మునిసిపల్ తుర్కపల్లిలోని ఫ్రీ ఏడ్యూకేషన్ అండ్ ఫీడింగ్ సెంటర్ లో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో చిన్నారులు టీచింగ్, ఫుడ్ పై వ్యాసాలు చెప్పారు. ఇప్పటికే ఈ సెంటర్ ద్వారా చిన్నారులకు ఖచ్చితంగా ట్యూషన్, ఫుడ్ అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం లో గో ఇండియా ట్రస్ట్ ఇంఛార్జ్ జాన్, ట్రస్ట్ డైరెక్టర్ సిస్టర్ మేరీ, చిన్నారులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

### మూడు తులాల బంగారం 50 తులాల వెండి అపహరణ



**తాండూరు నవంబర్ 18(జనంసాక్షి)** తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన సంఘటన తాండూరు పట్టణం రాజీవ్ కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది. యాలాల ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాళం వేసి బయటికి వెళ్లిన రాజీవ్ కాలనీకి చెందిన పోతుల బుజ్జమ్మ వైఫ్ ఆంజిలప్ప నివాసంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళం విరగొట్టి చోరీకి పాల్పడినట్లు తెలిపారు. చోరీలో సుమారు మూడు తులాల బంగారం, 50 తులాల వెండి అపార్నకు గురి అయినట్లు వెల్లడించారు. క్లూస్ టీమ్ ద్వారా విచారణ చేపట్టినట్లు తెలిపారు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు యాలాల్ ఎస్సై విఠల్ రెడ్డి పేర్కొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**యాచారం నవంబర్ 18 (జనం సాక్షి):**

ఉచిత వైద్య శిబిరానికి అనూహ్యమైన స్పందన లభించినట్లు ఉచిత వైద్య శిబిర నిర్వాహకులు చెప్పారు. మాల్ మర్రిగూడ రోడ్లో నెలకొని ఉన్న తత్వ ఆసుపత్రి వైద్య బృందం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. అనారోగ్యంతో ఉంటూ బీపీ, షుగర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న దాదాపు 100 మంది పైగా ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నట్లు నిర్వాహకులు చెప్పారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి వైద్య పరీక్షల నిర్ధారణ మేరకు పరీక్షలు చేసుకున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని పలువురు అనారోగ్య బాధితులు చెప్పారు. పేద ప్రజల అనారోగ్యం రీత్యా మెరుగైన వైద్యం అందించాలన్న దృక్పథంతోనే ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వైద్య బృందం చెప్పారు. వైద్య శిబిర సేవల్ని గ్రామీణ ప్రాంతంలో నివసించే వారంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎండి. ప్రణీతరావు డాక్టర్ దినేష్, డాక్టర్ సుమలత, నిరాన్ వినోద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల రహిత మేడ్చల్‌ను రూపొందిద్దాం

**ప్రతి ఒక్కరు ముందుండాలి : మేడ్చల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి**




**మేడ్చల్ (జనంసాక్షి) :** మాదకద్రవ్యాల రహిత మేడ్చల్ పురపాలక సంఘంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు ముందుండాలని మేడ్చల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభమై ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మేడ్చల్ పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ మాదకద్రవ్యాల రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మేడ్చల్ పురపాలక సంఘం, మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కె. పవన్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ మధురిమ, ఆర్ఐ రాజబాబుసిబ్బంది పాల్గొన్నారు.

## దుద్యాల నూతన ఎస్సైగా శ్రీశైలం బాధ్యతలు




**బొంరాస్‌పేట, దుద్యాల నవంబర్ 18 (జనంసాక్షి):** దుద్యాల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా శ్రీశైలం మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.తాండూరు టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఈయన బదిలీపై దుద్యాల మండలానికి రావడం జరిగింది. దుద్యాల మండలంలో విధులు నిర్వహిస్తున్న యాదగిరి బదిలీపై వికారాబాద్ విఆర్ కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై శ్రీశైలం మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

## అంగరంగ వైభవంగా మూడు రోజుల కార్తీక మహోత్సవం-2025



**ఖైరతాబాద్, నవంబర్ 18 (జనం సాక్షి) :** కార్తీక మహోత్సవం మూడు రోజుల పాటు అమీర్ పేట ఎంసిహెచ్ గ్రౌండ్స్ లో అంగరంగ వైభవంగా నిర్వ హించినట్లు హైబిజ్ వన్ ఫౌండర్, ఎండీ, నిర్వాహ కులు డా.జె.సంధ్య రాణి ఒక ప్రకటనలో తెలిపారు . హోమాలు, వ్రతాలు, అభిషేకాలు, పారాయణాలు లాంటి సకల కార్యక్రమాలను ఒకేచోట జరిపించ డం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు.నగర నలుమూలల నుంచి భక్త జనం పోటెత్తారని, ఇ లాంటి కార్యక్రమం వల్ల జనాలకి సనాతన ధర్మ ప్రాముఖ్యత తెలుస్తుందని అన్నారు. ఈ సందర్బం గా నిర్వహించిన శ్రీ మహా చండీ హోమంలో మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ వైస్ ఛైర్ పర్సన్ డాక్టర్ సీహెచ్ ప్రీతి రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు.అలాగే అయ్యప్ప పడిపూజలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివా స్ యాదవ్, కార్పొరేటర్ కేతినేని సరళ పాల్గొన్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక ప్రముఖు లు అడికె కార్తీక్ స్వామి, బ్రహ్మశ్రీ శ్రీనివాస శర్మ గురుస్వామి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ మల్టీ-ఫ్యాక్టర్ ఫండ్




**ముంబై, నవంబర్ 18 (జనంసాక్షి) :** ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ (ఇండియా) ఈ రోజు ఫ్రాంక్లిన్ ఇండియా మల్టీ-ఫ్యాక్టర్ ఫండ్ (ఎఫ్ఐఎంఎఫ్) అనే కొత్త ఫండ్‌ను ప్రారంభించినట్లు ప్రకటిం చింది. ఇది ఒక ఓపెన్-ఎండెడ్ ఈక్విటీ స్కీమ్, ఇది మల్టీ-ఫ్యాక్టర్ ఆధారిత పరిమాణాత్మక పెట్టుబడి వ్యూహంను అనుసరిస్తుంది. ఎఫ్ఐఎం ఎఫ్ డేటా ఆధారిత, వ్యవస్థీకృత విధానాన్ని ఉపయోగించి, క్వాలిటీ, విలువ, సెంటిమెంట్, ఆల్టర్నేటివ్స్ వంటి అంశాలపై ఆధారపడి స్టాక్‌లను ఎంపిక చేస్తుంది. ఈ ఫండ్ పెట్టుబడుల పరిధి భారతదేశంలోని మార్కెట్ క్యాపిటలైజేషన్ ఆధారంగా అగ్ర 500 కంపెనీలుగా ఉంటుంది. ఫండ్ ప్రారంభం సందర్భంగా ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఇండియా అధ్యక్షుడు అవినాష్ సత్వలేకర్ మాట్లాడుతూ.. ఫ్రాంక్లిన్ ఇండియా మల్టీ-ఫ్యాక్టర్ ఫండ్ ఈ సాంకేతికతను పెట్టుబడి వ్యూహాలలో సమన్వయం చేసిన అత్యుత్తమ ఉదాహరణగా నిలుస్తుంది. ఇది ఆధునిక సాంకేతికత, డేటా విశ్లేషణ, నిపుణుల పర్యవేక్షణను కలిపిన సమగ్ర పెట్టుబడి పరిష్కారాన్ని అందిస్తుందని అన్నారు. ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఇన్వెస్ట్‌మెంట్ సొల్యూషన్స్ హెడ్ అడమ్ పేట్రిక్ మాట్లాడుతూ.. భారతీయ పెట్టుబడిదారులకు డేటా ఆధారిత, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా మారగల, ఆర్థికంగా బలమైన వ్యూహంను అందిస్తున్నాము. చురేకైన మానవ పర్యవేక్షణకు తగినంత సౌలభ్యాన్ని కల్పిస్తున్నాము, తద్వారా మానవ నిర్ణయాలు డేటా ఆధారిత విశ్లేషణకు పరస్పర పూరకంగా పనిచేస్తాయని అన్నారు. ఫ్రాంక్లిన్ ఇండియా మల్టీ-ఫ్యాక్టర్ ఫండ్ ఫండ్ మేనేజర్ అరిహంత్ జైన్ మాట్లాడుతూ.. క్వాలిటీ, విలువ, సెంటిమెంట్, ఆల్టర్నేటివ్స్.. ప్రతి విభాగంలో ఉన్న ఉప-పరామితులు స్టాక్ పనితీరులోని వివిధ కోణాలను పట్టుకునేలా రూపకల్పన చేయబడ్డాయి. విభిన్న మార్కెట్ లలో విభిన్న అంశాలు మెరుగ్గా పనిచేస్తాయని అన్నారు.

# పీర్జాదిగూడలో ప్రజాబాట

**విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులు హామీ**
**పాల్గొన్న మాజీ మేయర్ అమర్ సింగ్, సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి**



**బోడుప్పల్- జనంసాక్షి :** పీర్జాదిగూడ 26వ డివిజన్ పరిధిలో మాజీ కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్‌సింగ్, టీఎస్ఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ చక్రపాణి, సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రతిమ సోను, డీ.ఇ. లింగయ్య, ఏ.డీ. విజయ్‌కుమార్‌రెడ్డి, ఏ.ఇ. సత్యనారాయణరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.కాలనీ పెద్దలు, స్థానిక నివాసితులు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా డైరెక్టర్ చక్రపాణి తక్కువ వోల్టేజ్ సమస్యలున్న ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చోట ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీ పెంపు చర్యలు తీసుకోవాలని సూచించారు. వినియోగదారులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా విద్యుత్ సరఫరా కొనసాగేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పీర్జాదిగూడలో ప్రస్తుత సబ్‌స్టేషన్‌తో పాటు అదనంగా మరో సబ్‌స్టేషన్ నిర్మాణం అవసరమని డైరెక్టర్ పేర్కొన్నారు. దీనికి కావాల్సిన స్థలాన్ని కేటాయించేందుకు సహకరిస్తామని మాజీ మేయర్ అమర్‌సింగ్ హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజలు సమిష్టిగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.



## ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

**పట్టించుకోని విద్యుత్ అధికారులు**



**మహేశ్వరం,నవంబర్18(జనంసాక్షి):**మహేశ్వరం మండలంలోని తుమ్మలూరు గ్రామంలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారయాన్ని రైతులు పేర్కొంటున్నారు.మహేశ్వరం జంక్షన్ నుంచి అంకర్లగూడెం ట్రాన్స్ ఫారంకు వచ్చే విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి.ట్రాన్స్ ఫారం నుంచి బోరు మోటార్లకు వెళ్లే విద్యుత్ తీగలు,విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.విద్యుత్ తీగలు ప్రమాదకారంగా మారడంతో రైతులు భయాందోళనలకు గురవుతున్నారు.విద్యుత్ తీగల సమస్యలను తీర్చాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు సూచించిన విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదంటున్నారు.ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలను సరి చేయాలని రైతులు తెలుపుతున్నారు.

## అభయాంజనేయ విగ్రహాన్ని ప్రతిష్ఠించిన మైనంపల్లి



**అల్వాల్, నవంబర్ 18 (జనంసాక్షి):** అల్వాల్ మండపంలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రతిష్ఠించారు. అల్వాల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విగ్రహ స్థాపన కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకులు మాచిరాజు జోగిరాజు, దార్ల శ్రీనివాస్ చారి సహకారం అందించగా, పరంకుశం మాధవ్, సి.వై. రాజు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

